## క్లుప్తంగా

### ఫిట్‌నెస్ తప్పనిసరి..



స్కూల్ బస్సును తనిఖీ చేస్తున్న ఎంవీఐ వెంకటపుల్లయ్య

**సత్తుపల్లిటౌన్:** స్కూల్ బస్సులు కండీషన్‌లో ఉండాలని.. ఫిట్‌నెస్ తప్పనిసరి అని సత్తుపల్లి ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య అన్నారు. గురువారం సత్తుపల్లి రవాణాశాఖ కార్యాలయం వద్ద స్కూల్ బస్సులను తనిఖీ చేశారు. స్కూల్ బస్సుల్లో అత్యవసర ద్వారాలు, ఫస్ట్‌ఎయిడ్ కిట్లు, ఫైర్ నియంత్రణ సాధనాలు, హ్యాండ్‌బ్రేక్ తప్పని సరిగా ఉండాలన్నారు. ఫిట్‌నెస్‌కు వచ్చే బస్సులకు అన్ని పత్రాలు ఉండాలని తెలిపారు. ఆయన వెంట రవాణాశాఖ కానిస్టేబుల్ తలారి రమేష్, హోంగార్డు ప్రసాద్ ఉన్నారు.

### సీఎం కప్ విజేతలకు ప్రశంసా పత్రాలు



విజేతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

**కారేపల్లి:** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు గురువారంతో ముగిశాయి. మహిళలు, పురుషులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడా అంశాల్లో పోటీలను నిర్వహించారు. విజేతలకు ఎంపీడీఓ చంద్రశేఖర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన యువతి, యువకులను వెలుగులోకి తేవడానికే సీఎం కప్ నిర్వహన జరుగుతుందన్నారు. క్రీడలను విజయవంతం చేసిన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ చెరుకుమళ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి ఏకలక్ష్మి, పీఈటీలు అంజయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

### సింగరేణి ఎంపీఓగా శ్రీనివాసరావు



ఎంపీఓ శ్రీనివాసరావు

**కారేపల్లి:** సింగరేణి మండల పంచాయతీ అధికారిగా చెరుకుమళ్ల శ్రీనివాసరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం రూరల్ మండలం ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు బదిలీపై సింగరేణి ఎంపీఓగా వచ్చారు. కాగా ఇక్కడ ఎంపీఓగా విధులు నిర్వర్తిస్తున్న రాజారావు ఖమ్మం రూరల్ మండలానికి బదిలీపై వెళ్లారు. ఎంపీఓ శ్రీనివాసరావును ఎంపీడీఓ చంద్రశేఖర్ ఆహ్వానించి బాధ్యతలు అప్పగించారు.

### ఎంపీడీఓకు సన్మానం

**వేంసూరు:** మండలంలో ఎంపీడీఓగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఎంపీడీఓ ఎస్.వీరేశంను గురువారం వేంసూరు మండల ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా పూల మాలలు, శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ఎంపీడీఓ దంపతులను సన్మానించారు.

### వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

**ఏన్కూరు:** మండలంలోని నాచారం శ్రీ అద్భుత వేంకటేశ్వరస్వామి ఆలయం 21 వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేలుకొలుపు, ఆరాధన, శాత్తుమరై, మంగళశాసనము, వాసుదేవ పుణ్యాహవచనం, కలిశాభిషేకం, మూలమంత్ర హోమం, పంచామృతాభిషేకం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఆలయ చైర్మన్ దళపతి వెంకటేశ్వరరాజు, ఈఓ శేషయ్య పాల్గొన్నారు.

**సాయిబాబా ఆలయాల్లో ..**

**ఎర్రుపాలెం:** మండలంలోని తక్కెళ్లపాడు, భీమవరం, ఎర్రుపాలెం గ్రామాల్లోని శ్రీసాయినాధుని ఆలయాల్లో గురువారం అర్చకులు సాంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా పూజలు చేశారు. బాబాకి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. మండలకేంద్రంలోని సాయిబాబా ఆలయంలో రామన్నపాలెం గ్రామానికి చెందిన తల్లపురెడ్డి నర్సిరెడ్డి–సునీత దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటస్వామి, సుబ్బారావు, శ్రీనివాసరావు ఉన్నారు.

### ప్రతిభ చూపిన విద్యార్థులకు మెమెంటోలు

**తల్లాడ:** మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పదో తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గురువారం మెమెంటోలు అందించారు. ఈ సందర్భంగా డి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో ఎంపీడీఓ బి.రవీంద్రారెడ్డి, ఎంఈఓ ఎస్.దామోదరప్రసాద్ మాట్లాడారు. మండలంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేయటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రవీణ్, అశోక్, నరసింహారావు, వేలాద్రి, వెంకటేశ్వరరావు, రాధాకృష్ణ, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# వేడుకలకు ఆలయం ముస్తాబు

- ఘనంగా దేవతా మూర్తుల విగ్రహాల ప్రతిష్ఠ
- నాలుగు రోజుల పాటు అంగరంగ వైభవంగా ఉత్సవాలు
- నేటి నుంచి 22 వరకు వేడుకలు



వల్లబిలో నూతనంగా నిర్మించిన కంఠమహేశ్వరస్వామి దేవాలయం

**ముదిగొండ:** మండలంలోని వల్లబిలో కంఠమహేశ్వరస్వామి, సురమాంభ నూతన ఆలయం నిర్మాణం దాతల సహకారంతో అభివృద్ధి చెందుతోంది. దీనికి సంభందించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. దశాబ్దాలుగా చరిత్ర కలిగి ప్రఖ్యాతి గాంచిన శివపార్వతులుగా ఉన్న కంఠమహేశ్వరస్వామిని ప్రతి ఒక్కరూ పూజింపబడే ఆరాధ్యమైన దేవుడిగా కొలుస్తారు. దేవతా మూర్తులను నూతన ఆలయంలో ప్రతిష్ఠించేందుకు గ్రామంలోని దాతల సహకారంతో ఆలయం నిర్మాణం చేపట్టి విగ్రహ ప్రతిష్ఠలు, హోమాలు, వివిధ పూజా కార్యక్రమాలను చేపట్టనున్నారు.

**దాతల సహకారంతో..**

వల్లబిలోని గ్రామసమీపంలో ప్రధాన రహదారి పక్కనే ఉన్న వ్యవసాయ భూమిలో రైతు రూ.12 లక్షల విలువైన 6 కుంటల స్థలాన్ని దాత కొండ వెంకులు, సుక్కమ్మ జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు ఆలయానికి అందజేశారు.

**నేటి నుంచి ప్రారంభం కానున్న వేడుకలు..**

గురువారం భక్తుల మాలాధారణ, గ్రామ దిగ్బంధనం, 20న (శనివారం) గణపతి పూజ, పుణ్యాహవచనం, మాతృకన్యాసం, పంచగవ్యప్రాశన, ఆచార్యాది రుత్వికరణం, దీక్షాధారణ, యాగశాల ప్రవేశం, జపానుస్థానములు ప్రారంభం, అఖండ దీపారాధన, వాస్తుపూజ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 21న విఘ్నేశ్వర పూజ, క్షీరాదివాసం, పంచామృతాభిషేకం, జలాదివాసం, ప్రభుతాబలి, దేవతల గ్రామోత్సవం, మహిళలచే కుంకుమార్చన, నీరజన మంత్రపుష్పములు, తీర్థప్రసాద వినియోగం, రాత్రి భక్త సురమాంబ దేవి నాటక ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 22న బోనాలు సమర్పించుట, రాత్రి స్వామికల్యాణం, వనదేవతల పూజలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలను అర్చకులు మట్టపల్లి మల్లిఖార్జున శర్మ, మహంకాళి రామప్రశాస్త్రి, మట్టపల్లి రామప్రశాస్త్రి ఆధ్వర్యంలో వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

**ప్రతిష్ఠించనున్న దేవతల విగ్రహాలు..**

గ్రామస్తుల సహాయ సహకారాలతో ఆలయం నిర్మాణం, విగ్రహాల ప్రతిష్ఠ, ఆలయ ప్రహరీతో పాటు రేణుకా ఎల్లమ్మ, వనం ఎల్లమ్మ, వనం మైసమ్మల విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. ముదిగొండ మండలంలోని ప్రతి కుటుంబం, రైతులు, పాడి పంటలు సుభిక్షంగా ఉండాలని, కుల, మత, వర్గ రాజకీయాలకు అతీతంగా వల్లబి గ్రామం అభివృద్ధి చెందాలని, గౌడ కుటుంబీకులచే నిర్మించిన దేవాలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు.

**దేవాలయాన్ని నిర్మించడం గర్వకారణం..**



కంఠమహేశ్వరస్వామి, సురమాంబదేవిల ఆలయం నిర్మాణం చేపట్టడం చాలా ఆనందంగా ఉంది. ఎప్పటినుంచో ఎదురు చూస్తున్న ఆలయం ఇప్పుడు ప్రారంభించుకోవడం మా అదృష్టం. ప్రజల సహాయ సహకారాలు అందించడంతో ఒక కోవెలను నిర్మించుకున్నాం.

– బెల్లంకొండ రామ్మూర్తి, వల్లబి

**అందరి సహకారంతోనే..**



అందరి సహకారంతోనే దేవాలయం నిర్మాణం చేపట్టడం జరిగింది. ప్రజల సుభిక్షంతో పాడి పంటలు సమృద్ధిగా పండాలని, రైతులు, ప్రజలు ఆయురారోగ్య, అష్టైశ్వర్యాలతో అభివృద్ధి చెందాలనే నూతన ఆలయం నిర్మాణం చేపట్టాం. ఇది అందరికీ ఆదర్శం.

– కొండ వెంకన్న, వల్లబి

# సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

**కల్లూరు రూరల్:** ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలు పొందుతున్న లబ్ధిదారులు ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తెలిపారు. గురువారం కల్లూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రూ.90.10 లక్షల విలువైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ అన్ని మతాలను గౌరవిస్తుందన్నారు. కల్లూరులో రూ.11 కోట్లతో ఆస్పత్రి నిర్మాణం, నియోజకవర్గంలో 85 కమ్యునిటీ హాళ్ల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అజయ్‌కుమార్, ఎంపీపీ రఘు, డాక్టర్ రఘు, చందర్‌రావు, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, ఎంపీటీసీ లక్ష్మణరావు, తహసీల్దార్ బాబ్జిప్రసాద్, ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకటేశ్వరావు, సొసైటీ చైర్మన్ లక్ష్మణరావు పలువురు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



పెద్దబీరవల్లిలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందిస్తున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్, డీసీసీబీ చైర్మన్ కూరాకుల

**బోనకల్:** మండలంలోని పెద్ద బీరవల్లి, బ్రాహ్మణపల్లిలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సిఫారసుతో మంజూరైన రూ.5,55,500 విలువైన 16 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి సొసైటీ అధ్యక్షుడు ఏనుగు నాగేశ్వరరావు, బీరవల్లి సొసైటీ చైర్మన్ కోటేశ్వరరావు, పలువురు ప్రజా ప్రతినిధులు, సొసైటీ అధికారులు పాల్గొన్నారు.

# రైతుల ఆవేదన ప్రభుత్వానికి పట్టదా..?

**ఎర్రుపాలెం:** రైతుల వద్ద నిల్వ ఉన్న మొక్కజొన్నలను ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని బీజేపీ మండల కమిటీ అధ్యక్షుడు ముక్కపాటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కండ్రిక గ్రామంలో రైతులు ఆరబోసిన మొక్కజొన్న కల్లాలకు వెళ్లి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోళ్లలో ప్రభుత్వం జాప్యం వల్ల అకాల వర్షాలతో పలు గ్రామాల్లో మొక్కజొన్న తడిసిపోయిందన్నారు. రైతుల ఆవేదన ప్రభుత్వానికి పట్టదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి గిట్టుబాటు ధరలకు కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవరకొండ కోటేశ్వరరావు, మిరియాల నాగేశ్వరావు, మోహన్‌రావు, వెంకటేశ్వరరావు, ప్రేమ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



సత్తుపల్లిరూరల్: కరపత్రాలతో ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, తదితరులు

**సత్తుపల్లిరూరల్/ఎర్రుపాలెం:** కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా గురువారం సత్తుపల్లిలోని తుంబూరు, తాళ్లమడ గ్రామాల్లో, ఎర్రుపాలెంలోని పెగళ్లపాడులో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జరిగే అభివృద్ధి పథకాలపై వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ప్రతినెల రూ.4 వేలు చొప్పున నిరుద్యోగ భృతి అందిస్తుందన్నారు. యువత భవిత, అమరుల ఆశయ సాధనే కాంగ్రెస్ విధానం.. తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగులకు అండగా ఉండేందుకు యూత్ డిక్లరేషన్ రూపొందించామని తెలిపారు. సీఎం కేసీఆర్ దిగిపోయే రోజు వచ్చిందని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేశ్వరి, మండల నాయకులు నర్సింహారావు, నాగిరెడ్డి, ఏడుకొండలు, వెంకటనారాయణ, నాగబాబు, జానీబాషా, వెంకటనర్సయ్యలు, రాజేష్, రామకోటారెడ్డి, రాఘవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు, పట్టణ అధ్యక్షులు కొత్రపాటి సాల్మన్‌రాజు, కొండూరు కిరణ్, వేల్పుల ప్రసాద్, కృష్ణ, బాబురావు, పుల్లయ్య, చిన్నబోయిన వెంకటేశ్వరరావు, తోట రాజేష్, హలావత్ వెంకటేశ్వర్లు, శివశంకర్, దుబ్బాక చందు, పిన్నబోయిన వెంకటేశ్వరరావు, శేషగిరి, రామకృష్ణ, రవీంద్ర, రాము, శ్రీను, నాగరాజు పాల్గొన్నారు.

### మధిరలో సీపీఎం విజయం ఖాయం

**ముదిగొండ:** రానున్న సాధరణ ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో సీపీఎం అభ్యర్థి విజయం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. గురువారం ముదిగొండలోని మచ్చా వీరయ్య భవనంలో మందరపు వెంకయ్య అధ్యక్షతన జోన్ స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు మరింత విస్తృతంగా అమలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకురాలు బండి పద్మ, వాసిరెడ్డి ప్రసాద్, మండల కార్యదర్శి పురుషోత్తం, వైస్ ఎంపీపీ దామోదర్, నాయకులు నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, రాజు, సతీష్, భద్రయ్య, కల్యాణ్, ధర్మయ్య, లింగయ్య పాల్గొన్నారు.

### జాగ్రత్తలు తీసుకోవాలి

**తల్లాడ:** వేసవి కాలంలో పొలాల్లో చెత్తను కాల్చేటప్పుడు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీఓ రవీంద్రరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పొలాల్లో చెత్తా చెదారాన్ని ఒక చోట పేర్చి తగులబెడుతుంటారని, ఇలాంటి సమయంలో మంటలు వ్యాపించి పొలాల సమీపంలో ఉన్న అవెన్యూ ప్లాంటేషన్, నాటిన మొక్కలు కాలిపోతున్నాయి కాబట్టి చెత్తకు నిప్పు పెట్టే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మొక్కలు కాలిపోతే అట్టి మొక్కలు స్థానంలో కొత్తమొక్కలు నాటాల్సి ఉంటుందనీ, అపరాద రుసుంతో పాటుగా పోలీస్ కేసు నమోదు చేయబడుతుందని తెలిపారు.

### ఆర్థిక సాయం

**సత్తుపల్లిటౌన్:** రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితురాలికి సత్తుపల్లి యువసేవా సమితి ఆధ్వర్యంలో గురువారం రూ.61 వేలు ఆర్థిక సాయం అందించారు. కూసుమంచి మండలం ధర్మతండా గ్రామానికి చెందిన జరపాల సింధు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైంది. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ దాతల సహకారాన్ని కోరింది. సత్తుపల్లి యువసేవ సమితి సభ్యులు రూ.61,145 లను దాతల నుంచి సేకరించి హైద్రాబాద్ వెళ్లి ఆస్పత్రిలో బాధితురాలి తల్లికి అందించారు. ఈ కార్యక్రమంలో యువసేవ సమితి బాధ్యులు జొన్నలగడ్డ రాజు, గుగ్గులోత్ సాయి, కిరణ్, నితిన్ పాల్గొన్నారు.

### న్యూసెన్స్ వెబ్ సిరీస్‌ను నిలిపివేయాలి



వీయంబంజర్ ఎస్సై సూరజ్‌కు ఫిర్యాదు చేస్తున్న విలేకరులు

**పెనుబల్లి:** జర్నలిస్టులను అవమానకరంగా చిత్రీకరించిన న్యూసెన్స్ వెబ్ సిరీస్‌ను నిలిపివేసి నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని పెనుబల్లి మండల విలేకరులు గురువారం వీయంబంజర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆహా ఓటీటీలో రిలీజ్ అయిన న్యూసెన్స్ అనే తెలుగు వెబ్ సిరీస్‌లో జర్నలిస్టులను కించపరిచే విధంగా దృశ్యాలను చిత్రీకరించారని, అసభ్యకరంగా చూపించారన్నారు. దీని కారకులపై కేసు నమోదు చేయాలంటూ విలేకర్లు సత్తుపల్లి రూరల్ సీఐ సీహెచ్ హనూక్, ఎస్సై జి.సూరజ్‌లకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె మీరా, షణ్ముఖ, మల్లెల రాజా, బాజీ, రమేష్, కిరణ్, శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించాలి



మేరీలైఫ్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ప్రసాద్, అంగన్‌వాడీ టీచర్లు

**సత్తుపల్లి:** సమాజంలో ఆరోగ్యకరమైన జీవన శైలిని అవలంబిస్తున్న పర్యావరణాన్ని పరిరక్షించాలని స్వచ్ఛంద సేవా సంస్థల సమన్వయకర్త చిత్తలూరి ప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహకుల ఆధ్వర్యంలో మేరీలైఫ్ పోస్టర్లను ఆవిష్కరించారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం జూన్ 5న పురస్కరించుకొని ప్రభుత్వం మేరీలైఫ్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. నీరు ఆదా చేయటం, వర్షపునీటిని నిల్వ చేయటం, పాఠశాల మరుగుదొడ్లకు నీటిని అందించటం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, చిరుధాన్యాలను ప్రోత్సహించటం వంటివి ఆరోగ్య జీవనశైలికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కృష్ణకుమారి, భవాణి, పద్మ, దేవి, ఏఎన్‌ఎం ధాయమ్మ, ఉపాధ్యాయులు నర్సింహారావు, పవన్, లాల్‌అహ్మద్ పాల్గొన్నారు.

### గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు

**ఎర్రుపాలెం:** మండలంలోని 31 గ్రామ పంచాయతీలలో గురువారం పారిశుద్ధ్యం వారోత్సవాలను నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రధాన రహదారులు, వీధులు వెంబడి పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. గ్రామాల్లోని శానిటేషన్ పనులను ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఈఓ శ్రీలక్ష్మి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు అప్పారావు, జయలక్ష్మి, అనురాధ, పుల్లారెడ్డి, కొత్తపల్లి విద్యాసాగర్, గోపాలరావు, వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, భాస్కరరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు నాగేశ్వరరావు, రామకృష్ణారెడ్డి, శ్రీను, కిషోర్, హారతి, రాము, సురేష్ పాల్గొన్నారు.

### శంకుస్థాపన

**మధిర:** మధిర శాసనసభ్యుడు, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అందించిన రూ.3 లక్షల నిధులతో కృష్ణాపురంలో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులకు గురువారం గ్రామ సర్పంచ్ సునీత, మధిర మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కిషోర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణం కోసం గ్రామీణ ఉపాధిహామీ పథకం నుంచి సీఎల్పీ లీడర్ నిధులు మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చెంచయ్య, బాలరాజు, రామారావు, సర్పంచులు మదర్ సాహెబ్ పాల్గొన్నారు.

### కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**పెనుబల్లి:** మండల కేంద్రంలో షాదీఖానాకు నిధులు మంజూరీ చేసినందుకు మండల బీఆర్‌ఎస్ నాయకులు, ముస్లిం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం పెనుబల్లి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ముస్లిం సంఘ నాయకులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్కినేని అలేఖ్య, బీఆర్‌ఎస్ నాయకులు వెంకట్రావు, ప్రసాద్, ముస్లిం సంఘ నాయకులు గౌస్, పెనుబల్లి సర్పంచ్ తావునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి..



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావ్

**కల్లూరు:** ప్రజలకు సేవ చేస్తూ ఆయా ప్రాంతాల అభివృద్ధి కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చానంటూ మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావ్ పేర్కొన్నారు. గురువారం కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య గ్రామంలో జలగం అనుచరుడు సాయిన్ని రామారావు గృహంలో తన అనుచరులు, అభిమానులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. నాడు రాజకీయ నాయకులు ప్రజలకు ఏమీ కావాలో గుర్తించి ఆ పనులు చేసే వారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఈ ప్రాంతానికి సాగర్ కెనాల్, కైలాష్ షుగర్ ఫ్యాక్టరీ తీసుకొచ్చారని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకూడదని, తమ స్థాయికి తగిన పనులు, ఉద్యోగాలు చేసుకుంటూ ఆర్థికంగా తల్లిదండ్రులకు అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రామారావు, శేషగిరిరావు, సయ్యద్ అమీరుద్దీన్, కోటేశ్వరరావు, న్యాయవాది రామ్ నరసింహారావు, వెంకటేష్, అప్పారావు, రంగారావు, దినాకర్, నరసింహారావు, వైస్ సర్పంచ్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



మధిర: కళ్లజోడు అందిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ లత



వైరారూరల్: కంటి పరీక్షలు చేస్తున్న దృశ్యం

**మధిర:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత కోరారు. ఈ సందర్భంగా 4వ వార్డులో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు కంటి చూపు లేక ఆస్పత్రికి వెళ్లి వైద్యం చేయించుకోలేని వారికోసం ప్రత్యేకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు అందజేస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండాలన్నారు. శిబిరంలో అవసరమైన వారికి కంటి అద్దాలను అందించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**సిరిపురంలో..**

**వైరారూరల్:** మండలంలోని కనకగిరి సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని గురువారం జెడ్పీటీసీ నంబూరి కనకదుర్గ, సర్పంచ్ మట్టూరి సత్యప్రసన్నాంబ ప్రారంభించారు. కంటి వెలుగులో భాగంగా రిటైర్డ్ టీచర్ కొంక వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం ఆయన కుమార్తె చావా జాన్సీ, అల్లుడు సత్యంబాబులు సిరిపురం గ్రామానికి డెడ్‌బాడీ ఫ్రీజర్ బాక్సును వితరణగా అందించగా గ్రామస్తులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, వైద్యులు ఉదయలక్ష్మీ, బాంధవి, నేత్ర వైద్య సహాయకులు శ్యాంబాబు, పంచాయతీ కార్యదర్శి హనుమంతరావు, మచ్చా నర్సింహారావు, మచ్చా వెంకటేశ్వర్లు, పరుచూరి రామారావు, మట్టూరి నాగేశ్వరరావు, ఐనాల కనకరత్నం, నారపోగు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**కేశిరెడ్డిపల్లిలో..**

**ఎర్రుపాలెం:** మండలంలోని కేశిరెడ్డిపల్లి గ్రామంలో గురువారం కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ దేవరకొండ శిరీష ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, డాక్టర్ వీరబాబు, సర్పంచ్ అప్పారావు, ఎంపీటీసీ మస్తాన్‌వలీ, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ అనీల్‌కుమార్, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్లు సాయిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ఏఎన్‌ఎం స్నేహ, సిబ్బంది పాల్గొన్నారు.

# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి



జాబ్‌మేళా పోస్టర్లు ఆవిష్కరిస్తున్న పొంగులేటి వర్గం నాయకులు

**కొణిజర్ల:** ఈ నెల 29న ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్‌మేళాను జయప్రదం చేయాలని కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, వైరా నియోజకవర్గ నాయకురాలు బానోత్ విజయాబాయి అన్నారు. గురువారం కొణిజర్లలోని పొంగలేటి క్యాంపు కార్యాలయంలో వారు జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. రిజిస్ట్రేషన్ కోసం పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోసూరి శ్రీనివాసరావు, రాయల పుల్లయ్య, పరికపల్లి శ్రీనివాసరావు, గుండ్ల కోటేశ్వరరావు, మోష రంజిత్, గడల నరేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు రూ.600లు ఇవ్వాలి



సత్తుపల్లిరూరల్: ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న ఆదినారాయణ

**సత్తుపల్లిరూరల్:** జాతీయ గ్రామీణ ఉపాధిహామీ కూలీలకు రోజుకూలీ రూ.600లు ఇవ్వాలని బీకేఎంయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. సత్తుపల్లి మండలం కాకర్లపల్లిలో ఉపాధిహామీ కూలీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., రోజుకు రెండు సార్లు ఫొటో తీసే విధానం ఎంఎంఆర్ సిస్టమ్‌ను రద్దు చేయాలన్నారు. కేంద్రం ఉపాధిహామీ పనులను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతుందన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్‌లో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సోమయ్య, జమలయ్య, లక్ష్మీ, కృష్ణారావు, శ్రీనివాసరావు, రవీంద్ర, సామ్రాజ్యం పాల్గొన్నారు.

**మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ..**

సత్తుపల్లి మండలంలోని నారాయణపురం, సదాశివునిపేట గ్రామాలలో ఉపాధిహామీ కూలీలను గురువారం వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గడిపల్లి కవిత కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కూలీలకు బిస్కెట్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ టీపీ మండల అధ్యక్షులు శ్రీరామ వెంకటేశ్వరరావు, మడిపల్లి రవి, మల్లాది బలరాం పాల్గొన్నారు.

**కల్లూరు రూరల్:** కల్లూరు మండలం కప్పలబంధం గ్రామ పంచాయతీలో గురువారం ఉపాధిహామీ కూలీలకు బీఆర్ఎస్ నాయకులు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నందిగం ప్రసాద్, ఉపసర్పంచ్ మాధవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి నవీన్‌రెడ్డితో పాటు నాయకులు సాంబశివారెడ్డి, నరేందర్‌రెడ్డి, కోటిరెడ్డి, సత్యం, వెంకటేశ్వర్లు, ఏసుబాబు, బుడ్డయ్య పాల్గొన్నారు.